క్లుప్తంగా

మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



వించిపేట(విజయవాడపశ్చిమ): ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన ఐద్వా, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యాన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఐద్వా నగర అధ్యక్ష, కార్య దర్శులు కె.శేషుమణి, జి.ఆదిలక్ష్మి తెలిపారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో గురువారం ఉమెన్స్ డే వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వారం రోజులు అనేక కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో సీఐటీయూ, ఐద్వా నాయకులు ఈవీ నారాయణ, వెంకట్రావు, వెంకటరత్నం, స్వప్న, దేవదాసు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెరా దరఖాస్తుల ఆమోదంలో జాప్యం లేదు

బీఏఐ వైస్ చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు


లబ్బీపేట(విజయవాడతూర్పు): రెరా దరఖా స్తులు జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆమోదం పొందుతున్నాయని బిల్డర్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ రెరా అథారిటీ నుంచి అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్స్, రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్స్ రిజిస్ట్రేషన్ విషయంలో నిర్మాణదా రులకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో సాంకేతిక సమస్యలతో కొన్ని ఆటంకాలు ఏర్పడినా, పదిహేను రోజుల్లో అన్ని దరఖాస్తులు పరిశీలించి ఆమో దించారని, ప్రస్తుతం ఎప్పటికప్పుడు అప్రూ వల్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దేవదాయ శాఖ కమిషనర్‌ను కలిసిన దుర్గగుడి చైర్మన్ రాంబాబు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవదాయ శాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్‌ను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. గొల్లపూడిలోని దేవ దాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో హరి జవహర్‌లాల్‌ను దుర్గగుడి పాలక మండలి సభ్యులు కలిశారు. తొలుత ఆయన్ను.. చైర్మన్ కర్నాటి రాంబాబు శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. అనం తరం పాలక మండలి తొలి సమావేశంలో చర్చించిన పలు అంశాలను చైర్మన్ రాంబాబు కమిషనర్‌కు వివరించారు. కమిషనర్‌ను కలి సిన వారిలో పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు చేయూత



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తోపుడు బం డ్లపై చిరువ్యాపారాలు చేసుకునే పలువురికి వెలంపల్లి ఫౌండేషన్ చేయూతనిచ్చింది. వారికి అవసరమైన తోపుడు బండ్లను అందజేసింది. నియోజకవర్గంలోని 47, 49 డివిజన్లకు చెం దిన ముగ్గురు చిరువ్యాపారులు గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివా సరావును కలిసి తమ బాధను విన్నవించారు. ఆయన ఆదేశాలతో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా సభ్యుడు వెలంపల్లి రాఘవ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు ముగ్గురికి మూడు బండ్లను అందించారు. కార్యక్రమంలో నాయకులు గోదావరి బాబు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలుని రాజగోపురం పనులు ప్రారంభం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కొత్తపేటలోని శ్రీ సత్యభామ రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆలయ రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస రావు చొరవతో సుమారు కోటి రూపాయ నిధు లను సీజీఎఫ్ నుంచి విడుదల చేయించారు. దీనిలో భాగంగా రాజగోపురం నిర్మాణానికి గురువారం సింహద్వారాన్ని ఏర్పాటు చేసి శం కుస్థాపన పనులను ప్రారంభించారు.

రేపు పాతశివాలయంలో కానుకల లెక్కింపు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పాతశివాల యంలో భక్తులు హుండీల ద్వారా సమర్పిం చిన కానుకలను ఈ నెల 4న లెక్కించనున్నట్లు ఈఓ హేమలతాదేవి గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఆ రోజు ఉదయం 7.30గంటలకు వివరాలను ఆలయ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, సం ప్రదాయ దుస్తులు ధరించాలని సూచించారు.



ఆడిటోరియం ముందు గతంలో కళాక్షేత్రం అని ఉన్న పేరు..



కొత్తగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును ఏర్పాటు చేసిన దృశ్యం

నాడు కళాక్షేత్రం..
నేడు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం

తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరును మార్చుతున్నారనే విమర్శలకు మునిసిపల్ అధికారులు సమాధానమిచ్చారు. గతంలో కేవలం కళాక్షేత్రమనే పేరు ఈ ఆడిటోరియంపై ఉండేది. దాతల సహకారాన్ని ప్రజలు నిత్యం జ్ఞప్తికి తెచ్చుకునేలా ఆడిటో రియం ముఖద్వారం వద్ద 'తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రం' పేరును శాశ్వతంగా ఉండేలా ఏర్పాటు చేశారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

దోమల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించండి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): నియోజక వర్గంలో పెరుగుతున్న దోమల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, యాంటీ లార్వా ఆప రేషన్ డ్రైవ్‌ను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని తన కార్యాలయంలో మలేరియా విభాగం అధికారు లతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వ హించారు. మలేరియా–3, 4, 6 ప్రాంతాల్లో పరి స్థితులకు అనుగుణంగా సిబ్బందిని, ఫాగింగ్ ఆటోలు, హ్యాండ్ స్ప్రేయింగ్ యంత్రాలు పెంచుకో వాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. కార్పొరేషన్ బయాలజిస్ట్ సూర్య నాయక్, మలేరియా విభాగం ఇన్‌స్పెక్టర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే సమాజాభివృద్ధి



ప్రదర్శనలు పరిశీలిస్తున్న సెర్ప్ సీఈఓ ఇంతియాజ్



విద్యార్థుల ప్రదర్శనలు

సెర్ప్ సీఈఓ ఇంతియాజ్

గుణదల(విజయవాడ తూర్పు): దైనందిన జీవితం లో అంతర్భాగమైన సైన్స్ ద్వారా ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుందని సెర్ప్ సీఈవో ఎ.ఎం.డి.ఇంతియాజ్ అన్నారు. సేఫ్(స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ), ఆంధ్ర లయోల కాలేజీ సం యుక్తంగా నగరంలోని లయోల కాలేజీలో గురు వారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో–2023ను ఇంతి యాజ్ ప్రారంభించి మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న ఎన్నో మార్పులను విద్యార్థులు అవగతం చేసుకుని ఇతరులకు జ్ఞానం పంచాల న్నారు. సైన్స్, టెక్నాలజీతోనే దేశం అభివృద్ధి చెందు తుందన్నారు.

కనెక్ట్ ఆంధ్ర సీఈవో కె.శివశంకర్ మాట్లాడుతూ పరి శీలన, పరిశోధన, ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ప్రకృతిలోని ప్రతి వస్తువు సైన్స్ పైనే ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో సేఫ్ అధ్యక్షురాలు జి.జోత్స్న, లయోల కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్, కరస్పాండెంట్ జేవీఆర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వై.టి.ప్రభ పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన 260 నమూనాలను పరిశీలించారు.



విద్యార్థుల నమూనా అంశాలను పరిశీలిస్తున్న అతిథులు

సర్వే చేసి రిపోర్టు ఇవ్వండి

పటమట(విజయాదతూర్పు): పటమటలంక నుంచి పకీర్‌గూడెం వరకు రోడ్డు వేయడానికి స్క్యూ బ్రిడ్జి కింద ఉన్న ఆక్రమణలను సర్వే చేసి రిపోర్టును అం దించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం నగర పర్యటనలో భాగంగా ఆయన వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, వీఎంసీ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గతో కలిసి 15వ డివిజన్‌లో పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ విధానాన్ని, స్థానికుల ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

రామలింగేశ్వరనగర్‌లోని వీఎంసీ ఖాళీస్థలంలో గ్రీనరి పెంచి పార్కును అభివృద్ధి చేయాలని ఉద్యా నవన విభాగం అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.చంద్రశేఖర్, ఏడీహెచ్ శ్రీనివాసు, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేని విద్యతో వ్యక్తిత్వ వికాసం



చిన్నారుల నృత్య ప్రదర్శన

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఒత్తిడి లేని విద్యతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని సైక్రియా టిస్టు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అన్నారు. మాచ వరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో గురువారం సాయంత్రం మారుతీనగర్ గ్రోయింగ్ మైండ్స్ ప్లేస్కూల్ 5వ వార్షికోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆటపాటలతో విద్యను అందిస్తున్న గ్రోయింగ్ మైండ్స్ ప్లేస్కూల్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. గైనకాల జిస్టు డాక్టర్ శ్రీదేవి, వీడీఎస్ లా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ దివాకర్ బాబు ప్రసంగించారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరిం చాయి. కార్యక్రమాలను స్కూలు డైరెక్టర్ నాగ ప్రసన్న, ప్రతిమ పర్యవేక్షించారు.

ఎయిమ్స్‌కు సిటీ సర్వీసు నడపాలని వినతి

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం సాంబమూర్తిరోడ్డు మీదుగా మంగళగిరి ఎయి మ్స్‌కు సిటీ సర్వీసు నడపాలంటూ గురువారం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎం.వై దానం కు వినతి పత్రం అందజేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే దేవీనగర్, మధురానగర్, గులాబీతోట, దుర్గాపురం, విజయదుర్గానగర్, కేఎ ల్‌రావు నగర్, భానునగర్ తదితర ప్రాంతాల వాసులు మంగళగిరి ఎయిమ్స్ వెళ్లాలంటే సిటీ సర్వీసు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మధురానగర్ నుంచి సాంబమూర్తి రోడ్డు మీదుగా రాయన పాడు వరకు వెళ్లే 14ఇ బస్‌లను తిరిగి కొన సాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆర్ఎం.. సానుకూలంగా స్పందించారు. సొసైటీ అధ్యక్షులు డాక్టర్ వసంత కుమార్, కార్యదర్శి కొండాయ గుం ట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు, మం డ రాము పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు

● వీటిని తొలగించరూ..!



మొగల్రాజపురం నిమ్మతోట సెంటర్‌లో నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఓ పార్టీకి చెందిన పెద్ద పెద్ద హోర్డింగ్‌లు పెట్టి నెలలు దాటుతున్నా తొలగించడం లేదు. ఎవరైనా చిన్నపాటి బ్యానర్లు కడితే వెంటనే స్పందించే సంబంధిత సిబ్బంది ఇంత పెద్ద హోర్డింగులు తీయకపోవడంతో స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీటిని తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

యువకుడు కనిపించడం లేదని ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు తిరిగి రాని ఘటనపై కొత్తపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోమలవిలాస్ ప్రాంతానికి చెందిన పొట్నూరి సాయికుమార్ దివ్య ఎల క్ట్రికల్, శానిటరీ షాపులో గుమస్తాగా పని చేస్తుంటాడు. సాయికుమార్ ఇతర ఊర్లకు ఆర్డర్, కలెక్షన్లు చేస్తుంటాడు. గత నెల 25వ తేదీ ఊరి నుంచి వచ్చిన సాయికుమార్ షాపు నకు వెళ్తున్నానని చెప్పాడు. సాయంత్రం తిరిగిఇంటికి రాకపోవడంతో యజమానిని ఆరా తీయగా, అసలు షాపునకు రాలేదని చెప్పారు. దీంతో ఆందోళన చెందిన తల్లి ఝాన్సీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): జంక్‌ఫుడ్ తినడంతో ఆరోగ్య సమస్యలను కొనితెచ్చు కుంటున్నారని, ఆహార అలవాట్లు మార్చుకోవాలని రాజస్తాన్‌లోని జేజేటీయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.భ్రమరాం బిక అన్నారు. ఎంజీ రోడ్డులోని శ్రీ దుర్గామ ల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం రాబోయే తరాలకు ఆహారం అనే అంశంపై సదస్సు జరిగింది. భ్రమరాంబికా మాట్లాడుతూ యుక్తవయస్సులో స్త్రీలు రుతుస్రావ సమ స్యలు ఎదుర్కొంటున్నారని, ఆహార అల వాట్లు మార్చుకుంటే వీటిని పరిష్కరించుకో వచ్చన్నారు. చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. సదస్సులో ప్రిన్సిపాల్ ఎస్.క ల్పన, జంతు, మత్స్య సాంకేతిక విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఫార్మసీ కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): చెన్నైకు చెం దిన మెడికల్ కోడింగ్ కంపెనీ ఒమేగా హెల్త్ కేర్ గురువారం నగరంలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపి కలు నిర్వహించింది. బీ ఫార్మసీ నాలుగో సం వత్సరం విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. వారిలో సిద్ధార్థ ఫార్మసీ విద్యార్థులు 69 మంది, ఇతర కళాశా లలకు చెందిన ఆరుగురు ఎంపికైనట్లు పేర్కొ న్నారు. వారిని కాలేజీ యాజమాన్యం అభి నందించింది. కార్యక్రమాన్ని కళాశాల ప్లేస్ మెంట్ అధికారి కిలారు నవీన్‌బాబు పర్యవే క్షించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): మహిళలు అన్ని రంగాల్లో రానించాలని న్యాయవాది రాధ, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, డీవైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సింగ్‌నగర్ 58వ డివి జన్‌లోని వడ్డెరకాలనీలో గురువారం మహిళా సదస్సును నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించా ల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉంద న్నారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'యానిమేల్స్' చిత్ర పోస్టర్ ఆవిష్కరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): యానిమేల్స్ ది వైల్డ్ షాడోస్ సినిమా పోస్టర్‌ను సీనియర్ నటుడు సుమన్ ఆవిష్కరించారు. రూరల్ మండలం గొల్లపూడి పరిధి వైఎస్సార్ కాలనీలోని చిత్ర యూనిట్ కార్యాలయంలో గురువారం పోస్టర్‌ను విడుదల చేశారు. బెజవాడలోని లొకేషన్స్‌లో చిత్రీ కరించిన ఈ చిత్రానికి సంబంధించిన పలు అంశాల గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం నటుడు సుమన్ మాట్లాడుతూ చిన్న సినిమాల కథ, కథనాలు బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు. చిత్ర నిర్మాత షెహనాజ్, దర్శ కుడు లియో భార్గవ్‌లు మాట్లాడుతూ యానిమేల్స్ ది వైల్డ్ షాడోస్ కథ ఆకట్టుకుంటుందని తెలిపారు.



యానిమేల్స్ చిత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నటుడు సుమన్

కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు శ్రీకాంత్, నటులు కుమార్ చంద్ రాయుడు, షఫీ, అర్బాజ్, కుమార్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్‌పై మక్కువ చూపాలి

భవానీపురం(విజయవాడపశ్చిమ): సైన్స్‌తో దేశాభి వృద్ధి జరుగుతుందని, దీనిపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా అకాడమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానో పాధ్యాయుడు డేవిడ్ రాజు తెలిపారు. ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ప్రాజెక్ట్ 2021–22కు గొల్లపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా అకాడమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన రెం డు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. లయోల కళా శాలలో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా అంబేడ్కర్ హైస్కూల్ విద్యా ర్థులు ఎస్ సాయికుమార్ (9వ తరగతి), బీ లోకేష్ (10వ తరగతి)లు సోలార్ విద్యుత్ వినియోగానికి సంబంధించి తయారు చేసి ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి ప్రతిభకు అద్దం పట్టాయి. వారికి గైడ్‌లుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజు, సైన్స్ ఉపాధ్యాయులు ఎండీ ఖాజా షరీఫ్ వ్యవహ రించారు. ఈ సందర్భంగా గురువారం హైస్కూ ల్‌లో విద్యార్థులను కరస్పాండెంట్ సత్యనా రాయణ, అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు ఆర్ గోపాలం, ఎం.నరసింహారావు, మోహన్‌రావు, నాగేశ్వరరావు, సంగీతరావు, నాగేశ్వ రరావు అభినందించారు.



సైన్స్ ప్రాజెక్ట్‌లను తిలకిస్తున్న విద్యార్థులు

వృత్తి విద్యా నైపుణ్యం పెంపుతో అభివృద్ధి



మాట్లాడుతున్న యూబీఐ చీఫ్ మేనేజర్ ప్రవీణ

కృష్ణలంక(విజయవాడతూర్పు): మహిళలు వృత్తి విద్యా నైపుణ్యం పెంచుకుని అభివృద్ధి చెందాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రవీణ అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ తరగతు లను గురువారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎదురు చూడకుం డా స్వయం ఉపాధిని కల్పించే ఇలాంటి వృత్తిలో శిక్షణ పొందితే నలుగురికి ఉపాధి అందచేయవచ్చ న్నారు. ఎం.బి.విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వరూపరాణి మాట్లాడుతూ ఇప్పటికే 7 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేశామన్నారు. కార్యక్రమం లో ఎం.బి.విజ్ఞాన కేంద్రం మహిళా శిక్షణ విభాగం బాధ్యులు పి.విజయ, రామరాజు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని ఏపీ ఎన్జీవో హోంలో ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉద్యోగులకు క్యారమ్స్, మెమరీ గేమ్, అంత్యాక్షరి, చెస్ పోటీలు జరిగాయి. శుక్రవారం నృత్య పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు జరుగుతాయని, నగరంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొనాలని ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బం డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, పశ్చిమ కృష్ణా ఎన్జీవో అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. కార్యక్రమాలను ఏపీ ఎన్జీవో సం ఘ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వి. నిర్మల కుమారి , కన్వీనర్ మాధవి నిర్వహించారు.



క్యారమ్స్ ఆడుతున్న ఉద్యోగులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని నిరు పేదలకు కూడా రాజ్యాధికారం అప్పగించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన పోలిమెట్ల శరత్‌కుమార్ ఎమ్మెల్సీ ఎండీ రుహు ల్లాను సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. నేతలు ఎండీ హఫీజుల్లా, అమిత్, గెల్లిపోగు రాజు, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

'నూర్ బాషా దూదేకుల' సంఘం రాష్ట్ర యూత్ కన్వీనర్‌గా కాలేషావలి



విజయవాడ స్పోర్ట్స్: నూర్ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సం ఘం (రిజిస్టర్ నెంబర్: 223/2021) రాష్ట్ర యూత్ కన్వీనర్‌గా షేక్ కాలీషావలిని నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓతూరి రసూల్ సాహెబ్ తెలిపారు. కాలీషావలి స్వగ్రామం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందూరు. విజయవాడలోని ఓ హోట ల్‌లో గురువారం జరిగిన సంఘ సమావేశంలో కాలీషావలికి నియామక పత్రాన్ని అందజేశారు. సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సయ్యద్ బాజి, కార్యదర్శి ఎంబీఏ నాగూర్‌బాబు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్) : గొల్లపూడి రైల్వే ట్రాక్ సమీపంలో గంజాయి విక్రయి స్తున్న ఇద్దరు వ్యక్తు లను భవానీపురం పోలీసులు అరెస్ట్ చేశారు. గొల్లపూడి పం ట కాల్వ రైల్వే గేటు వద్ద గంజాయి విక్ర యిస్తున్నారని పోలీసు లకు సమాచారం అం దింది. మహేష్, ఏసపోగు వంశీ గం జాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబ డ్డారు. ఐదు కేజీల గం గంజాయి దొరికింది.